మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 18.11.2023

హైదరాబాద్ HYDERABAD

పేజీలు: 14+4+16/ Pages: 14+4+16/12

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 163 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



# హైదరాబాద్ హైటెక్ హంగులు

## డిజిటల్ మాధ్యమాల్లో ఐటీ కారిడార్ హవా

## సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ల విస్తృత ప్రచారం

*హైటెక్ రోడ్లు.. కిలోమీటర్ల పొడవునా ఫ్లైఓవర్లు.. భారీ బహుళ అంతస్థుల భవనాలు.. హైదరాబాద్‌లో ఎటుచూసినా ఇవే కనిపిస్తున్నాయి. ఇంతటి హైటెక్ హైదరాబాద్‌ను సోషల్ ఇన్‌ఫ్లూయెన్సర్లు కండ్ల ముందు చూపిస్తున్నారు. కొందరు ప్రొఫెషనల్స్ అయితే డ్రోన్ కెమెరాలతో క్లిక్‌మనిపిస్తున్నారు. ఐటీ కారిడార్‌లోని భవనాలు, రోడ్లు, కూడళ్లను వివిధ కోణాల్లో తీసి ట్విట్టర్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లో ఫొటోలు, వీడియోలను షేర్ చేస్తున్నారు.*

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ): ఆధునికతకు ఐటీ కారిడార్ కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఆకాశాన్నంటే బహుళ అంతస్థుల అద్దాల మేడలు హైదరాబాద్ రూపురేఖలను ఒక్కసారిగా మార్చేశాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌ను తలదన్నేలా ఐటీ కారిడార్‌లో అడుగు పెట్టగానే సరికొత్త నగరం కండ్ల ముందు కదులాడుతున్నది. మాదాపూర్‌తో పాటు కొండాపూర్, రాయదుర్గం, గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, నార్సింగి, పుప్పాల్‌గూడ, ఫైనాన్సియల్ డిస్ట్రిక్, కోకాపేట దాకా ఐటీ కారిడార్ విస్తరిస్తున్నది. దీంతో ఈ ప్రాంతాల్లో భారీ అంతస్థుల భవనాలు వెలుస్తున్నాయి. ఆ వీధులన్నీ విదేశాలను తలపిస్తున్నాయి. కొత్తగా ఏర్పాటవుతున్న ఆధునిక వ్యాపార కేంద్రాలు, టెకీల అభిరుచులకు అనుగుణంగా ఏర్పాటైన వ్యాపార సంస్థల దృశ్యాలను ఇన్‌ఫ్లూయెన్సర్లు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు.

**బీఆర్ఎస్ సర్కారు శ్రమకు గుర్తింపు**

అంతర్జాతీయ పెట్టుబడులు రావాలంటే మెరుగైన మౌలిక వసతులు, అనుకూల పాలసీలు ఎంతో ముఖ్యం. ఈ రెండింటిపై దృష్టిపెట్టిన బీఆర్ఎస్ సర్కారు అనేక కంపెనీలను ఆకర్షించింది. ఐటీ, రియల్ ఎస్టేట్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దీంతో ఐటీ కారిడార్ హైటెక్ హంగులను జోడించుకొని వావ్! అనిపించేలా తయారైంది.



శుక్రవారం నిర్వహించిన జూబ్లీహిల్స్ రోడ్‌షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్. భారీగా తరలివచ్చిన జనం

# నరహంతక కాంగ్రెస్

## వందల మంది బిడ్డలను పొట్టనబెట్టుకున్నది: కేటీఆర్

**ప్రగతి సాగాలంటే బీఆర్ఎస్ గెలవాలి**

- ఇక్కడి కాంగ్రెస్, బీజేపోళ్లు రాహుల్‌గాంధీ, నరేంద్రమోదీ చేతిలో కీలుబొమ్మలు
- ఢిల్లీ పార్టీలకు ఓటేస్తే సింగరేణి మింగేస్తరు
- వారిని నమ్మి ఓటేస్తే హైదరాబాద్ ఆగమే
- తెలంగాణకు ఉన్న ఒకే గొంతు కేసీఆర్..
- ఎంతమంది వచ్చినా మాకు భయం లేదు
- సుడిగాలి పర్యటనలో మంత్రి కేటీఆర్

› IV

*లెవ్వమంటే లేస్తరు, కూసోమంటే కూసుంటరు.. ఉస్కో అంటే ఉస్కో.. డిస్కో అంటే డిస్కో.. వీళ్లకు అంతకంటే సినిమా ఉన్నదా? ఈ కాంగ్రెస్, బీజేపీ దరిద్రులు రాహుల్‌గాంధీ, నరేంద్రమోదీ చేతిలో కీలుబొమ్మలు. మళ్లొక్కసారి ఢిల్లీ చేతికి మన జుట్టు ఇచ్చి, తెలంగాణకు ఉన్న ఒక్క గొంతు కేసీఆర్‌ను వదులుకుంటే నాశనం అయ్యేది, నష్టపోయేది తెలంగాణ సమాజమే.*

*1956లో ఉన్న తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్. తెలంగాణకు ఆంధ్రకు ఇష్టం లేని లగ్గం చేసిందే ఈ ఢిల్లీ దొర రాహుల్ ముత్తాత నెహ్రూ. 1968లో 370 మంది పిల్లలను పిట్టల్ని కాల్చినట్టు కాల్చి చంపింది కాంగ్రెస్ పార్టీయే. 1971లో తెలంగాణ ప్రజలు 11మంది ఎంపీలను గెలిపిస్తే.. వాళ్లందరినీ గొర్రెల్లా గుంజుకుపోయి కాంగ్రెస్‌లో కలిపి ప్రజల ఆశలను తుంగలో తొక్కింది ఇందిరమ్మ.*

-మంత్రి కేటీఆర్

